14-06-2025
శనివారం
మల్కాజిగిరి

jayabheri...

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 257 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.

**జయభేరి, హైదరాబాద్ :**

పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ICCC) లో విద్యా శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంతో రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకు రావాలని చెప్పారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో

...మిగతాది 2 లో



## ప్రమాద స్థలాన్ని పరిశీలించి సివిల్ హాస్పిటల్ కు ప్రధాని మోదీ

గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మొత్తం 265 మంది మరణించారు. ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఉదయం అహ్మదాబాద్‌లో పర్యటిస్తున్నారు. మొదట అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి బయలుదేరిన ఎయిర్ ఇండియా AI171 విమానం కూలిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన వెంటన కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు.

**జయభేరి, గాంధీనగర్, జూన్ 13 :**

గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదానికి కారణాలపై అధికారులను, రామ్మోహన్ నాయుడును ఆయన ఆరా తీశారు.అనంతరం అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్‌కు వెళ్లారు ప్రధాని మోదీ. ఘోర విమాన ప్రమాదంలో చనిపోయన వారి కుటుంబసభ్యులను ప్రధాని మోదీ పరామర్శించారు. వారి కుటుంబాలకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గాయపడి చికిత్స పొందుతున్న వారిని ప్రధాని పరామర్శించారు. విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ ఏకైక ప్రయాణికుడు మహేష్ విశ్వాస్ కుమార్ ను ప్రధాని మోదీ పరామర్శించి, అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భారత సంతతికి చెందిన బ్రిటిష్ జాతీయుడైన అతను 11A సీటులో ప్రయాణిస్తున్నాడు. విమానం కూలిన తరువాత అతను నడుచుకుంటూ వెళుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఎయిర్ ఇండియా ప్రకారం, బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానంలో 12 మంది సిబ్బంది, మొత్తం 230 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు కాగా, 53 మంది బ్రిటన్ పౌరులు, ఏడుగురు ఫ్రాన్స్ వాసులు, ఒక కెనడా వాసి ఉన్నారు. చనిపోయిన వారిలో

...మిగతాది 2 లో

## తల్లుల అకౌంట్లలలోకి రూ 10,091 కోట్లు

**జయభేరి, విజయవాడ, జూన్ 13 :**

కూటమి పాలన ఏడాదైన సందర్భంగా సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం స్కీంను ఏపీ ప్రభుత్వం ప్రారంభించింది. 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం అమలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా విద్యార్థులను స్కూల్, ఇంటర్ కాలేజీలకు పంపుతున్న తల్లులకు ఖర్చు రూ 10,091 కోట్లు అందిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు చొప్పున కేటాయించారు. అయితే ఇందులో రూ.2 వేలను స్కూల్ మెయింటనెన్స్, పచ్చదనం పరిశుభ్రత, డెవలప్ గ్రాంట్ కింద స్కూల్ ఖాతాలకు చేరుతుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇదివరకే తెలిపారు. గతంలో ఇంట్లో ఎంత

...మిగతాది 2 లో






## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

- సోమవారం పొద్దున్నే రండి

**జయభేరి, హైదరాబాద్, జూన్ 13 :**

ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయం తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. ఇంతకు ముందుఓ సారి నోటీసులు జారీ చేసినా.. తాను విదేశీ పర్యటనకు వెళ్తున్నానని రాలేనని.. వచ్చిన తర్వాత విచారణకు హాజరవుతానని చెప్పారు. ఆ మేరకు ఏసీబీ అధికారులు ఇప్పుడు నోటీసులు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో ఓ సారి ఈడీ ఎదుట కూడా హాజరయ్యారు.

...మిగతాది 2 లో

## సిద్దిపేటలో యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**జయభేరి, సిద్దిపేట :**

సిద్దిపేటలో శుక్రవారం జరిగిన యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గోన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు.. మీరు నేను ఒక కుటుంబం మీరంతా నా ఆత్మీయ తమ్ముళ్లు గులాబీ జెండా కోసం మి పటిమ పట్టుదలను నా గుండెల్లో పెట్టుకుంటా. సిద్దిపేటలో పుట్టిన గులాబీ జెండా రజతోత్సవం జరుపుకుంది. రజతోత్సవానికి ప్రత్యేకంగా నిలువడానికి సిద్దిపేట నుండి వరంగల్ వరకు పాదయాత్రగా వచ్చిన మీ అందరికి పేరు పేరున ధన్యవాదాలు. ఇంత సుదీర్ఘ పాదయాత్రను ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి విజయవంతం చేసిన మీకు ఎం చేసిన తక్కువే. యువత వ్యసనాలకు బానిస అవ్వొద్దు. తల్లిదండుకు అండగా నిలవాలి.

...మిగతాది 2 లో




2 లో

## మా పురోగతిలో భాగస్వామ్యం అవ్వండి

తెలంగాణ అన్ స్టాపబుల్..
ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్
ప్రతి భాగస్వామ్యం లావాదేవీ కాదు...
అది ఒక మార్పు
'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్'లో
మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

## పారామిలిటరీ బలగాల్లో అత్యుత్తం సీఆర్పీఎఫ్

- సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలు సేవలను మరువలేం
- ఉగ్రవాద మావోయిస్టుల నిర్మూలనలో సీఆర్పీఎఫ్ పాత్ర కీలకం
- అత్యాధునిక ఆయుధాలను అందిస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**జయభేరి, హైదరాబాద్ :**

జమ్మూ కాశ్మీర్ సహా దేశంలోని ఉగ్రవాదం, వేర్పాటువాదం ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదంతోపాటు



మావోయిస్టుల ఏరివేతలో సీఆర్పీఎఫ్ బలగాలు చూపుతున్న తెగువ అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలోని అంతర్గత శాంతి భద్రతలను పరిరక్షించడంలో సీఆర్పీఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. దేశ అంతర్గత

...మిగతాది 2 లో

## అంతులేని విషాదం వెనుక..

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోదీ

గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉండటంతో బీజేపీ శ్రేణుల్లో విషాదం అలుముకుంది.
పోలీస్ డిప్యూటీ కమీషనర్ కానన్ దేశాయ్ మీడియాతో మాట్లాడుతూ.. 265 మృత దేహాలు అహ్మదాబాద్‌లోని సివిల్ హాస్పిటల్‌కు చేరాయని తెలిపారు. విమానంలో ఉన్న 241 మందితో పాటు, ఐదుగురు MBBS విద్యార్థులు, ఒక పోస్ట్ గ్రాడ్యుయేట్ రెసిడెంట్ డాక్టర్, ఒక డాక్టర్ భార్య కూడా మరణించారు. విమానాశ్రయ పరిధికి వెలుపల ఉన్న BJ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో విమానం కూలిపోవడంతో మరో 60 మంది విద్యార్థులు గాయపడ్డారు. మోదీ శుక్రవారం నాడు విమాన ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గాయపడిన వారిని పరామర్శించేందుకు అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్‌ను కూడా సందర్శించారు. ఈ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతిచెందారు. విమానంలో ఉన్న బాధితుల కుటుంబాలకు సహాయం చేయడానికి, ఎయిర్ ఇండియా అహ్మదాబాద్, ముంబై, ఢిల్లీ, గాట్‌విక్ విమానాశ్రయాలలో ఫ్రెండ్స్ & రిలేటివ్స్ అసిస్టెన్స్ సెంటర్లను ఏర్పాటు చేసిందని ఎయిర్ క్యారియర్ తెలిపింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ సునీల్ తత్కారే బంధువు కూడా ఈ ప్రమాదంలో మరణించారు. అపర్ణ మహాడిక్ తత్కారే బంధువు భార్య, ఆమె ఎయిర్ హోస్టెస్‌గా పనిచేస్తుండగా, ఆమె భర్త ఎయిర్ ఇండియాలో పైలట్‌గా పనిచేశారు. ప్రమాద స్థలంలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆరు బృందాలు రాష్ట్ర, కేంద్ర ఏజెన్సీలతో కలిసి శిథిలాలను తొలగించే పనిలో నిమగ్నమై ఉన్నాయి, అని ఒక NDRF సిబ్బంది తెలిపారు.

## ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు

నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని, డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని అన్నారు. సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

ఓ సారి ఏసీబీ విచారణకు వెళ్లినా లాయర్ ను అనుమతించలేదని మళ్లీ వెనక్కి వెళ్లిపోయారు. అప్పట్లోనే మరోసారి పిలుస్తారని ప్రచారం జరిగింది కానీ ఎలాంటి నోటీసులు రాలేదు. చాలా కాలం తర్వాత గత నెలలో నోటీసులు ఇచ్చారు. ఈ నోటీసులపై అప్పట్లో కేటీఆర్ కేటీఆర్ సోషల్ మీడియాలో స్పందించారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, కేసు పూర్తిగా రాజకీయ వేధింపు అయినప్పటికీ, నేను ఖచ్చితంగా ఏజెన్సీలతో సహకరిస్తానని ప్రకటించారు. చాలా ముందుగానే పార్టీ కార్యక్రమాల కోసం UK & USAకి వెళ్లాలని ప్లాన్ చేసుకున్నానని తెలిపారు. తాను తిరిగి వచ్చిన తర్వాత వారి ముందు హాజరవుతాను. ACB అధికారులకు అదే విషయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశానని ప్రకటించారు. ఆ ప్రకారం ఇప్పుడు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. ఏసీబీ కేసును క్వాష్ చేయాలని కేటీఆర్ సుప్రీంకోర్టు వరకూ వెళ్లారు. కానీ అనుకున్న ఫలితం రాలేదు. దీంతో అప్పట్లో ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. 'అసలు ఫార్ములా ఈ రేస్ ఎందుకు తీసుకురావాలనుకున్నారు.?, ఎవరి నిర్ణయం వల్ల నగదు బదిలీ చేశారు.?, HMDA నిధులు ఎలా బదిలీ చేశారు.?, అగ్రిమెంట్లు, ఆర్బీఐ అనుమతి లేకుండా ఎలా చెల్లింపులు చేశారు.?, HMDA నుంచి ఈ కార్ రేసింగ్‌కు రూ.55 కోట్లు ట్రాన్స్‌ఫర్ ఎలా జరిగింది.?, ఐటీకి HMDA రూ.8.6 కోట్లు ఎందుకు పే చేయాల్సి వచ్చింది.?, 10 సీజన్స్ నిర్వహించాలని వారు షరతులు విధించారా.?, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిల పాత్ర ఏంటి.?' వంటి వాటిపై గత విచారణలో అడిగినట్లుగా చెబుతున్నారు. ఎన్నికలకు ముందు ఫార్ములా ఈ నిర్వహించే కంపెనీకి హెచ్ఎండీఏ ఖాతా నుంచి యాభై కోట్ల ను చెల్లించారు. తర్వాత ఎన్నికల్లో.. బీఆర్ఎస్ పరాజయం పాలైంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో యాభై కోట్ల గోల్ మాల్ పై చర్యలు ప్రారంభించారు. అయితే తన ఆదేశంతోనే చెల్లించామని కేటీఆర్ అంగీకరిస్తున్నారు. ఫార్ములా ఈ రేసు కోసం.. హైదరాబాద్ కోసమే చెల్లించామని అంటున్నారు. ఇందులో అవినీతికి అవకాశమే లేదని చెబుతున్నారు.

## యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం

ప్రతి ఒక్కరు లైఫ్ లో సెటిల్ అయ్యి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలి. ప్రతి మనిషి జీవితానికి దశ దిశను నిర్ధారించే వయస్సు 2550 ఏళ్ల మధ్య కాలం. ఈ సమయంలో ఎంత సమయం కష్టపడ్డావ్ అనేది బేరీజు వేసుకొని ప్రతి నిమిషం కష్టపడాలి. ఆన్లైన్ గేమ్స్ తో యువత జీవితాలు నాశనం చేసుకుంటుంది. యువత ఈ బెట్టింగ్ భూతానికి దూరంగా ఉండాలి. పని చిన్నదా పెద్దదా అనేది ముఖ్యం కాదు.. ఏదో ఒక పని చేసి ముందు స్థిరపడండి. సమయం చాలా విలువైనది. ఏ వయస్సులో చెయ్యాల్సింది ఆ వయసులోనే చెయ్యాలి. పోయిన సమయం తిరిగి రాదు. ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు సాగండి. మీలో ప్రతి ఒక్కరు ఒక్కో నాయకుడు కావాలి. అందుకు నా వంతుగా ఎం చెయ్యాలో అది చేస్తా మద్యం, డ్రగ్స్ వ్యాసనాలకు తావు ఇవ్వకండి, నా టీంలో అటువంటి వ్యసనపరులకు స్థానం లేదు. ఇంకో మూడేళ్ళలో వచ్చేది మళ్ళీ మన బీఆర్ఎస్ ప్రభుత్వమే. రేవంత్ పాలనలో ఏ ఒక్క స్కీం కూడా అమలు కావడం లేదు. రైతులను, ఉద్యోగులను, విద్యార్థులను, వృద్ధులను, యువతను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసాడు. ప్రజలకు పాలు ఏందో నీళ్లు ఏందో అర్థం అయ్యింది. వాళ్లే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

## పారామిలిటరీ బలగాల్లో అత్యుత్తం

భద్రత విషయంలో సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలను వెలకట్టలేనివని అభివర్ణించారు. రాంచిలోని బిర్సాముండా విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అక్కడి నుండి బిఎస్ఎఫ్, హెలికాప్టర్ ఎం ఐ 17, లో జంషేడ్‌పూర్ వెళ్లారు. విప్లవ వీరుడు బిర్సా ముండా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుండి సీఆర్పీఎఫ్ కేంద్రానికి వెళ్లిన బండి సంజయ్ నూతనంగా నిర్మించిన పలు సీఆర్పీఎఫ్ భవనాలను ప్రారంభించారు. అందులో 480 టైప్2, 24 టైప్3 కుటుంబ నివాస గృహాలు, 20 పడకల ఆసుపత్రి, స్టోర్ బిల్డింగ్, ట్రేడ్స్‌మెన్ షాప్, 180 మందికి గల మెన్ బ్యారక్ లు ఉన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎంపీ విద్యుత్ బరణ్ మహతో అదనపు డీజీ అమిత్ కుమార్, ఐపీఎస్ అధికారులు శాలినీ, సాకేత్ కుమార్ తోపాటు పలువురు పోలీసు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైనవారికి సంతాపం తెలుపుతూ 2 నిమిషాలు మౌనం పాటించారు. సిఆర్.పీ.ఎఫ్. జవాన్లు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ భద్రత కోసం, ప్రత్యేకించి తీవ్రమైన దుర్భర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ మాతృభూమికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. వారి సేవలను దృష్టిలో ఉంచుకుని జవాన్లకు, అధికారులకు వారి కుటుంబాలతో నివసించేందుకు వీలుగా గృహ నిర్మాణాల్ని నిర్మిస్తున్నాం. జంషేడ్ పూర్ లోని సీఆర్పీఎఫ్ గ్రూప్ కేంద్రంలో 165 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన 480 టైప్2, 24 టైప్3 కుటుంబ ఆవాసాలతోపాటు భండార్ భవనం, ట్రేడ్స్‌మెన్ షాప్, 20 బెడ్ల ఆసుపత్రి, అధికారుల మెస్, 180 మందికి సరిపడా మెయిన్ బ్యారక్ లను నిర్మించడంతోపాటు నా చేతుల ద్వారా వాటిని ప్రారంభించడాన్ని గర్వంగా భావిస్తున్నాను. విధుల్లో ఉన్న సీఆర్పీఎఫ్ జవాన్లు, అధికారులు తమ కుటుంబాలను సురక్షిత వాతావరణంలో ఉంచి, పిల్లలకు మంచి విద్య అందించడంలో వీలు కల్పించి, ఎటువంటి ఆందోళన లేకుండా దేశ సేవలో మునిగిపోవడానికి ఈ రెసిడెన్షియల్ క్వార్టర్స్ ఎంతగానో ఉపయోగపడతాయి.

## అకౌంట్లలలోకి రూ 10,091 కోట్లు

మంది పిల్లలున్నా ఒక్కరకే అమ్మ ఒడి నగదు ఇచ్చేవారని.. ఇప్పుడు ఇంట్లో ఉన్న అందరు పిల్లలకు తల్లికి వందనం ఇస్తున్నారని తల్లులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను స్కూల్, ఇంటర్ కాలేజీలకు పంపిస్తున్న తల్లుల ఖాతాల్లో నగదు అవుతోంది ఇద్దరు పిల్లలు ఉంటే రూ.26 వేలు తల్లుల ఖాతాల్లో జమ చేస్తోంది ఏపీ ప్రభుత్వం. నలుగురు పిల్లలు ఉన్న తల్లికి, "తల్లికి వందనం" కింద చంద్రబాబు ప్రభుత్వం రూ.60 వేలు మంజూరు చేసింది. స్కూల్ డెవలప్ గ్రాంట్ కింద 8 వేలు పోనూ మిగతా రూ.52 వేలు తల్లి ఖాతాలో కావడంపై హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ లకు ఆ కుటుంబం ధన్యవాదాలు తెలిపిందని టీడీపీ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. జగన్ మోహన్ రెడ్డి రెడ్డి 5 ఏళ్ళలో ఖాతాలో జమ చేసిన డబ్బు, చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాదిలో ఇవ్వడంతో ఆ కుటుంబం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# అంతులేని విషాదం వెనుక..

అహ్మదాబాద్ నుంచి లండన్ గాత్విక్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం గురువారం మధ్యాహ్నం కుప్పకూలింది. ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు. అయితే, విమానం టేకాఫ్ సమయంలో వింగ్ ఫ్లాప్‌లు సమస్యగా ఉండొచ్చని విమానయాన నిపుణులు చెప్పారు.




విమానం దిగుతున్నట్లు, అది నేలను తాకినప్పుడు పెద్ద పేలుడు సంభవించినట్లు చూపిస్తుంది. విమానయాన నిపుణుడు జెఫ్రీ థామస్ మాట్లాడుతూ "నేను వీడియోను చూసినప్పుడు, చక్రాలు ఇంకా బయట ఉన్నాయి, కానీ ఫ్లాప్‌లు లోపలికి వెళ్లాయి" అని అన్నారు. ''ఇది వింతగా ఉంది. ఎందుకంటే విమానం పైకి లేవడానికి సాయం కోసం ఫ్లాప్‌లను సాధారణంగా టేకాఫ్ తర్వాత కొంత సమయం పాటు బయట ఉంచుతారు'' అని జెఫ్రీ అన్నారు. చక్రాలు సాధారణంగా 10-15 సెకన్ల తర్వాత లోపలికి వెళ్తాయి. తర్వాత 10-15 నిమిషాలలో ఫ్లాప్‌లను నెమ్మదిగా లోపలికి లాగుతారు'' అని ఆయన అన్నారు. మరో నిపుణుడు టెర్రీ టోజర్ మాట్లాడుతూ "వీడియోను చూసి చెప్పడం కష్టం, కానీ ఫ్లాప్‌లు విచ్చుకుని ఉన్నట్లు కనిపించడం లేదు. విమానం సరిగ్గా టేకాఫ్ కాలేకపోవడానికి అదే కారణం కావచ్చు" అని అన్నారు. "ఫ్లాప్‌లను సరిగ్గా సెట్ చేయకపోతే, అది మానవ తప్పిదం కావచ్చు. కానీ, వీడియో దానిని నిరూపించేంత స్పష్టంగా లేదు" అని మాజీ పైలట్, బకింగ్‌హామ్‌షైర్ న్యూ యూనివర్సిటీలో సీనియర్ లెక్చరర్ అయిన మార్కో అన్నారు. లండన్‌కు టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం రెండు ఇంజిన్లు పనిచేయకపోవడంతో మేడే కాల్ చేశారు. వెంటనే అది నియంత్రణ కోల్పోయిన మెడికల్ కాలేజీ హాస్టల్ బిల్డింగ్ మీద కూలింది.

ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందిలో ఒక్క ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డాడు. మెడికల్ కాలేజీలో లంచ్ టైం కావడంతో చాలా మంది మెడికోలు తినడానికి వచ్చారు. అదే సమయంలో విమానం కూలడంతో మంటలు చెలరేగి దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. ఈ ప్రమాదంలో మెడికల్ కాలేజీ హాస్టల్లోని 24 మంది మెడికోలు సైతం ప్రాణాలు కోల్పోయారు. మృతుల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ సంఘటనపై ఎయిర్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసింది మరియు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చింది. అహ్మదాబాద్‌లోని సివిల్ హాస్పిటల్ పక్కన ఉన్న బిజె మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలిపోయింది. భోజన సమయంలో ఈ సంఘటన జరిగింది, ఆ సమయంలో హాస్టల్‌లోని మెస్ ఏరియా వైద్య విద్యార్థులతో నిండి ఉంది. శిథిలాల ఫోటోలు మరియు వీడియోలు మరియు హాస్టల్‌పై ప్రమాదం యొక్క ప్రభావం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి, ఇది దేశవ్యాప్తంగా షాక్ మరియు దుఃఖాన్ని రేకెత్తిస్తోంది. మరోవైపు విమానయాన శాఖ తన దర్యాప్తును వేగంగా ప్రారంభించింది. విమాన ప్రమాదంపై దర్యాప్తుకు రంగంలోకి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దిగింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రొటోకాల్స్ ప్రకారం ప్రమాద ఘటనపై దర్యాప్తు ప్రారంభించింది. మరోవైపు వివిధ విభాగాల్లోని నిపుణులతో హైలెవెల్ కమిటీ ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ అధ్యయనం చేయనుంది. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దర్యాప్తులో సహాయం చేయడానికి యూకే నుంచి అధికారులు భారత్ వస్తున్నారు. ఇండియాలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకు సాయం చేయడానికి సిద్ధమని తాము అధికారికంగా చెప్పినట్లు యూకే ఎయిర్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ తెలిపింది. విమానంలో బ్రిటిష్ పౌరులు ఉన్నందున, యూకే బృందానికి దర్యాప్తులో నిపుణుల హోదా ఇవ్వనున్నారు. "మేం నిపుణుల బృందాన్ని ఇండియాకు పంపుతున్నాం. ఈ విషాద సమయంలో ఈ ఘటనతో ప్రభావితమైన ప్రతి ఒక్కరి గురించి మేం బాధపడుతున్నాం" అని ఏఏఐబీ తెలిపింది అమెరికా దర్యాప్తు అధికారులు కూడా భారత్ రానున్నారు. యూఎస్ బృందానికి నాయకత్వం వహించనున్నట్లు, క్రాష్ దర్యాప్తుకు సహాయం చేయనున్నట్లు నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్‌టీఎస్‌బీ) ఎక్స్‌లో తెలిపింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసీఏవో) అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా భారత ప్రభుత్వం అవసరమైన సమాచారాన్ని అందిస్తుందని పేర్కొంది. కూలిపోయిన విమానం బోయింగ్ 7878 డ్రీమ్‌లైనర్. ఇది అమెరికాలో తయారైంది. మరో వైపు ఈ ప్రమాదం 37 సంవత్సరాల క్రితం జరిగిన విమాన ప్రమాద జ్ఞాపకాలను తిరిగి తెచ్చింది. ఆ ప్రమాదంలో మొత్తం 137 మంది మరణించారు. ఈ ప్రమాదంలో బోయింగ్ 737200 విమానం వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం వల్ల కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానం నోబుల్ నగర్‌లోని ఒక పొలంలో కూలిపోయింది. ఈ ప్రమాదం భారత చరిత్రలో అత్యంత దారుణమైన విమాన ప్రమాదంగా భావిస్తారు. అది 1988 సంవత్సరం. నవంబర్ 19న, బోయింగ్ 737200 విమానం అహ్మదాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తోంది. ఈ సమయంలో, వాతావరణం సరిగా లేకపోవడటం వల్ల, విమానం ల్యాండింగ్‌లో ఇబ్బందిని ఎదుర్కొంది. ఈ సమయంలో, ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తుండగా, విమానం విమానాశ్రయానికి సమీపంలోని నోబుల్ నగర్ సమీపంలోని వరి పొలంలో పడిపోయింది. ఇక్కడ విమానం నేలను ఢీకొట్టి కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానంలో ఉన్న 135 మందిలో 133 మంది మరణించారు. 2 మంది ప్రాణాలతో బయటపడ్డారు. అహ్మదాబాద్ విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో చాలా మంది మరణించారు. ఈ ప్రమాదం 1988లో జరిగిన ప్రమాదాన్ని గుర్తు చేసింది. ఆ సంవత్సరం విమానం కూలిపోయినప్పుడు, విమానంలో 135 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో 133 మంది మరణించగా, అద్భుతంగా ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డారు.

> ఇండియాలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకు సాయం చేయడానికి సిద్ధమని తాము అధికారికంగా చెప్పినట్లు యూకే ఎయిర్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ తెలిపింది. విమానంలో బ్రిటిష్ పౌరులు ఉన్నందున, యూకే బృందానికి దర్యాప్తులో నిపుణుల హోదా ఇవ్వనున్నారు. "మేం నిపుణుల బృందాన్ని ఇండియాకు పంపుతున్నాం.

# మా పురోగతిలో భాగస్వామ్యం అవ్వండి




- తెలంగాణ అన్ స్టాపబుల్... ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్
- రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రండి
- ప్రతి భాగస్వామ్యం లావాదేవీ కాదు... అది ఒక మార్పు
- 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

**జయభేరి, హైదరాబాద్ :**

దేశంలో ఇతర రాష్ట్రాలకు సంక్షేమం, అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పలు దేశాల ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్ లో 'ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ - 2025'ను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ' మొదట్లో చాలా మంది తెలంగాణ ఏర్పాటు అసాధ్యమన్నారు. కానీ.. ఆనతి కాలంలోనే తెలంగాణ అన్ స్టాపబుల్ అనే స్థాయికి ఎదిగింది. రాష్ట్ర జీడీపీ ₹16.12 లక్షల కోట్లకు చేరింది. 10.1 శాతం వృద్ధి రేటుతో దేశ సగటు (9.9%)ను దాటేసింది. తలసరి ఆదాయం ₹3.79 లక్షలు. ఇది దేశ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ. ఏడాదిన్నర కాలంలోనే రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సేకరించగలిగాం. గత 14 నెలల్లో లైఫ్ సైన్సెస్ లో రూ. 40వేల కోట్ల పెట్టుబడులను సాధించాం. 2 లక్షల ఉద్యోగాలు సృష్టించాం. రాష్ట్ర జీడీపీలో సేవల రంగం వాటా 66.3 శాతం. దేశంలో ఇది 55 శాతంగా ఉంది. ఇవి అంకెలు కాదు... తెలంగాణ పురోగతికి నిదర్శనాలు' అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'ప్రతి భాగస్వామ్యం ఒక లావాదేవీ కాదు... అది ఒక మార్పు. అందుకే అంతర్జాతీయ భాగస్వామ్యాలతో తెలంగాణ పురోగతిని మరో అడుగు ముందుకు తీసుకెళ్లాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆగ్రో ఇన్నోవేషన్, ఏఐ గవర్నెన్స్, స్మార్ట్ హెల్త్ సిస్టమ్స్, డిజిటల్ ఫార్మింగ్, ఫ్యూచర్ - రెడీ ఎడ్యుకేషన్, సస్టైనబుల్ మాన్యుఫ్యాక్చరింగ్, క్లీన్ ఎనర్జీ తదితర అంశాల్లో ప్రపంచ దేశాలతో పని చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం' అని చెప్పారు. 'మిగిలిన రాష్ట్రాలు ట్రెండ్‌ను అనుసరిస్తే... తెలంగాణ దాన్ని సృష్టిస్తుంది. అందుకే కేవలం ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు మాత్రమే రావొద్దు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు కలిసి రండి' అని పిలుపునిచ్చారు. 'బ్రెజిల్, జర్మనీ, రష్యా, కామెరూన్, మాల్టా, యూకే, బల్గరేయా, బెల్జియం, యూఏఈ, దుబాయి తదితర 25 దేశాల ప్రతినిధులు ఒకే వేదిక పైకి రావడం శుభపరిణామం. ఇది ఒక సదస్సుగా మిగిలిపోకుండా వివిధ దేశాల మధ్య సంస్కృతి, వ్యూహాలు, టెక్నాలజీ బదలాయింపునకు వారధిగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సహాకాలను మీ దేశంలోని పారిశ్రామికవేత్తలకు వివరించండి. ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా వారిని ప్రోత్సహించండి' అని కోరారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ డిప్లోమేటిక్ రిలేషన్స్(ఐవోడీఆర్) మాల్టా గవర్నర్ లిల్లో మగ్రా, కార్యదర్శి మార్సెల్లో పట్టి, బెల్జియం ఎంపీ ఇవాన్ పెట్రోవ్, జర్మనీ డిప్లొమాట్ డానియల్ జెర్బిన్, అర్జెంటీనా ఎంపీ క్లాడియో సింగోలనీ, ఐబీసీ ఛైర్మన్ సాల్మన్ గట్టు, డైరెక్టర్ గ్లోరియా సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

■ అధికారులతో డివిజన్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, కాప్రా :





చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కుషాయిగూడ, VN రెడ్డి నగర్, తర్వాత సాయి కృష్ణ ఎంక్లేవ్ , శివ సాయి నగర్, న్యూ వాసవి శివ నగర్, వైష్ణవి ఎంక్లెవ్ , సోనియా గాంధీ నగర్ DC కాలనీ, చర్లపల్లి, VN రెడ్డి నగర్ లో మంజూరు చేయించిన పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను పరిశీలించడానికి, కాలనీల సమస్య పరిష్కారానికి అధికారులతో కలిసి పర్యటించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాటర్ వర్క్స్, GHMC పరిధిలోని అన్ని పనులను ఎమ్మెల్యే దగ్గర వుండి పరిశీలించారు. పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కుషాయిగూడ లోని బస్తి దవాఖాన నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయానికి రావాలని ఆదేశించారు. అంగడివాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడి నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు మంచి ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో GHMC అధికారులు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కాలనీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

■ స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

జయభేరి, ఎల్బీనగర్ :

జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ IAS ని జిహెచ్ఎంసి క్యాంపు కార్యాలయంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి డివిజన్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ 2 లో నూతన ఓపెన్ జిమ్ పరికరాలను పిల్లల ఆట పరికరాలను ఏర్పాటు చేయాలని.. రంగా రెడ్డి కాలనీ లో నూతన రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని.. సాహెబ్ నగర్ స్మశాన వాటికలో వీధి దీపాలు, ప్రహరీ గోడ, నూతన రంగులుతో అభివృద్ధి చేయాలని.. డివిజన్ పరిధిలోని బృందావన్ మెడోస్, శ్రీ శ్రీనివాస కాలనీ, సౌభాగ్యనగర్, జక్కిడి కాలనీ లో నూతన రోడ్లు, వీధి దీపాలు, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మించాలని.. బృందావన్ మెడోస్, మైల్ స్టోన్ డెవలపర్స్ కాలనీ లో ఓపెన్ జిమ్ పరికరాలను, పిల్లల ఆట పరికరాలను ఏర్పాటు చేయాలని.. NGOs కాలనీ, సచివాలయ నగర్ లో జరుగుతున్న ఉమెన్స్ థీమ్ పార్కులో ఓపెన్ జిమ్ పరికరాలను, పిల్లల ఆట పరికరాలను, ప్రహరి గోడకు ఫెన్సింగ్ మరమ్మతులు, ఓపెన్ నాల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని.. సచివాలయ నగర్ కాలనీలో పలు నూతన రోడ్లు నిర్మాణం చేపట్టాలని.. లుమిని ఎలైట్స్, మారుతి నగర్, పివిఆర్ కాలనీ, విజయనగర్, బృందావన్ మెడోస్, గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీ, శ్రీ గాయత్రి నగర్, మహాలక్ష్మి నగర్, గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీ ఫేస్ 4, భవాని ఎంక్లేవ్ కాలనీలనీ పార్కు స్థలాలకు ప్రహరీ గోడలు నిర్మించాలని.. ఆఫీసర్స్ కాలనీ లోనీ శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం నుంచి సామా నగర్ మెయిన్ రోడ్డు వరకు నూతన రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.



## మహిళా అదృశ్యం

జయభేరి, హయత్ నగర్ :

సూర్యవంశి కాలనీ, పెద్ద అంబర్పేటకి చెందిన సంపంగి తిరుపతమ్మ (55), భర్త తిరుపతయ్య, గురువారం తేదీ 12 నాడు రాత్రి 10:00 గంటలకు నా (కూతురు రాములమ్మ కూతురు) మనుమరాలు శిరీష నీ సూర్యవంశం కాలనీ చివర్లో ఉండే వాళ్ళ ఇంటి దగ్గరికి తీసుకెళ్లి వదిలేసి అక్కడి నుండి తిరిగి ఇంటికి రాలేదు. మేము తిరుపతమ్మ గురించి చుట్టుపక్కల వెతికినా కూడా ఎటువంటి ఆచూకీ లభించ లేదు. మా బంధువుల దగ్గర వెతికిన ఎటువంటి ఆచూకీ లభించలేదు అని.. తన భార్య తిరుపతమ్మ నీ వెతికి పెట్టవలసిందిగా తిరుపతమ్మ భర్త తిరుపతయ్య ఫిర్యాదు పై కేసు నమోదు చేయనైనది. మాకు ఐదుగురు సంతానం. ఇద్దరు బిడ్డలు. ముగ్గురు కొడుకులు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



జయభేరి, మేడిపల్లి :

మేడిపల్లి పీఎస్ పరిధిలో బుధవారం తేదీ 11 రాత్రి 10:30 గంటలకు ఒక్క వ్యక్తి సైదులు (40), నివాసం ఇంజాపూర్ బి.యన్.రెడ్డి నగర్ చెందిన వ్యక్తి RTC బస్సు దిగి నారాపల్లి బావర్చి ఎదురుగా రోడ్డు దాటుతుండగా ఒక లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా ఘట్కేసర్ నుండి ఉప్పల్ వైపుకు బండిని నడుపుకుంటూ వచ్చి రోడ్డు దాటుతున్నటువంటి సైదుల్ని బలంగా గుద్దగా తలకి బలమైన గాయం కాగా అక్కడికక్కడే మరణించాడు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని జరిగింది విచారించడం జరుగుతుంది. యాక్సిడెంట్ కి కారణమైన లారీని సీజ్ చేయడం జరిగింది. ఈ ప్రమాదంపై మేడిపల్లి ఇన్స్పెక్టర్ బాటసారులకు రోడ్డు దాటుతున్న సమయంలో అప్రపత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.

## ఇంటికి తిరిగి రాలేదు



జయభేరి, మేడిపల్లి :

మేడిపల్లి పీఎస్ పరిధిలో బాషకర్ల వెంకటేశ్వర్లు (46), తండ్రి రాఘవులు, వృత్తి : హౌస్ హోల్డ్ తన కుమార్తెతో రాయంచ ఎనక్లేవ్, peerzadiguda నందు నివసిస్తున్నారు. తేదీ 03.06.2025 ఉదయం 10:00 గంటలకు వెంకటేశ్వర్లు తన కూతురు ఇంటి నుండి బయటకు వాకింగ్ (బీడీ తాగడానికి) వెళ్తున్నానని చెప్పి వెళ్లిపోయాడు, నేటి వరకు ఇంటికి తిరిగి రాలేదు అని తన కూతురు పిర్యాదు మేరకు ఇట్టి విషయం పై మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనధి.

# సమాజాభివృద్ధికి మూలం విద్య
# విద్యార్థులకు విద్యా సౌభాగ్యం

■ విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫార్మ్స్ పంపిణీ

జయభేరి, కేశంపేట :



సమాజ అభివృద్ధికి మూలం విద్యేనని నమ్మే ప్రముఖ ప్రజాప్రతినిధి, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రత్యేక విద్యా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల శిక్షణా సాధనాలైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, స్కూల్ యూనిఫార్మ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించడంతో, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్య ఎవరికి అయినా పునాదని. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్యార్థులు ఎక్కువగా వెనుకబడిన తరగతులకు చెందినవారని ఆమె అన్నారు. వారు బాగుపడాలి అంటే పాఠ్య వనరులు, ప్రోత్సాహం, తగిన శిక్షణ అవసరమని ఆమె అన్నారు. ఈ చిన్నపాటి కృషి వారి భవిష్యత్ నిర్మాణానికి కొంత తోడ్పడాలని నా ఆశ అని ఆమె తెలిపారు.

చిన్నారి హక్కు చదువు అని, చదువు వృద్ధికి అడ్డుగా ఉండకూడదు అని పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల్లోని పరిస్థితులు మెరుగయ్యాయని, ఉపాధ్యాయుల కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిఒక్కరు ఒక అడుగు వేస్తేనే సమాజం ముందుకు సాగుతుందని ఆమె అన్నారు. రాజకీయ నాయకులు కేవలం పదవుల్లో మాత్రమే కాకుండా, పదవికి ముందు మరియు తరువాత కూడా సేవా దృక్పథంతో ఉండాలి అంటూ సమాజ సేవ పట్ల తన అంకితభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్ర శేఖర్, ఇంచార్జీ ఎంపిడిఓ కిష్టయ్య, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు విద్యావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీతారామ్, అపర్ణ, స్వప్న, లోకేశ్వరి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి, అనసూయ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ దివ్యసింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యావతి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యా సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా వారి భావోద్వేగాలను పంచుకుంటూ మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి లను కృతజ్ఞతలతో సత్కరించారు.

# నిజమైన లబ్దిదారులకు అన్యాయం

■ మార్కెట్ దుకాణాలను అక్రమంగా అనర్హులకు కేటాయించిన అధికారుల చర్యపై ఆందోళన

■ సస్పెండ్ చేయాలని డిమాండ్

జయభేరి, బెల్లంపల్లి :



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ దుకాణాలను అక్రమంగా అనర్హులకు కేటాయించిన అధికారుల చర్యపై ఆందోళన చేశారు. శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు ధర్నాకు దిగారు. అర్హులకు కేటాయించాల్సిన షటర్లను అక్రమంగా అనర్హులైన ఐదుగురికి కేటాయించారని ఆందోళనకారులు ఆరోపించారు. షటర్లను లాటరీ పద్దతి ద్వారా 25 మందికి కెటాయిస్తామన్నారు. కాని కొంత మంది లాలుచి పడి డబ్బులకు అమ్ముడుపోయి లాటరీ తీసే సమయములో అప్పటికప్పుడు కొంతమంది పేర్లు ఉన్న చీటీలను కమీషనర్ కి ఇచ్చి ఆ చిట్టిలో ఉన్న పేర్లనే ప్రకటించారనీ ఆరోపించారు. ఈ వ్యవహారమంత జిల్లా కలెక్టర్ కలెక్టర్, బెల్లంపల్లి మున్సిపల్ అధికారుల సమక్షములోనే జరిగినదనీ తెలిపారు. అందరు చూస్తుండగానే నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేశారని మండిపడ్డారు. బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ నూతన షెటర్లు లాటరీ ద్వార కేటాయింపు విషయంలో లాటరీ తీసే సమయంలో వెనక వైపు నుండి దొంగ చిటీలు కూరగాయల వ్యాపారానికి సంభంధం లేని వారి పేర్లు డ్రా పద్ధతి ద్వారా అక్రమంగా షాప్స్ కేటాయించినతీరు ,చిటి అందించే సాక్షాలు, ఫోటో, విడియోలు మా దగ్గర నిరూపించడానికి ఉన్నాయనీ తెలిపారు. షటర్ల కేటాయింపు విషయంలో అవకతవకలకు పాలుపడిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా కెటాయించిన వారి పేర్లను తొలగించి నిజమైన లబ్దిదారులకు కెటాయించాలని లేని పక్షంలో అన్యాయం జరిగిన నిజమైన లబ్దిదారులు వ్యాపారస్తులను, ప్రజలను కలపుకొని, బెల్లంపల్లిలో పెద్దఎత్తున ఆందోలన, నిరాహారదీక్ష చేపడతామని హెచ్చరించారు. అక్రమంగా కేటాయించిన 10, 19, 16, 21, 87 ఈ నంబర్ల గల షటర్లను అర్హులైన వ్యాపారస్తులకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి అఫ్జల్, ఆనంద్ సుదర్శన్, ఖలీల్ బేగ్, అన్వర్ ఖాన్, శ్రీనివాస్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి

■ కలెక్టర్ కు స్వాగతం పలికిన జిల్లా అధికారులు

జయభేరి, మేడ్చల్ :



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మిక్కిలినేని మను చౌదరి జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కీసర గుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన అర్చకులు వేదోచ్చరణ మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డిఓలు, జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మార్వోలు, పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు.

## బస్తి దవాఖాన నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే



జయభేరి, కాప్రా :

కుషాయిగూడ బస్తి దవాఖాన నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. దవాఖానలో నెలకొన్న ప్రధాన సమస్య నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్లు, దవాఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన స్నేహ మిత్ర డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు



జయభేరి, మల్లాపూర్ :

సైనిక్ పూరిలోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గత 17 సంవత్సరాల నుండి ప్రవేటు ట్రాన్స్పోర్ట్ ఆటో, వ్యాన్లు నడుపుతున్నాము అని.. ఈ సంవత్సరం నుండి బస్సులలో వ్యాన్లలో పిల్లలను ఆటో, వ్యాన్ లో ఎక్కవద్దు అని మా బస్సు లోనే రావాలి అని స్కూల్ యాజమాన్యం ఒత్తిడి తెస్తున్నారు. మాకు బ్రతకడానికి వేరే దారి లేదు అని వారు ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఆటో వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సీజ్

జయభేరి, సంగారెడ్డి :

పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలను అధికారులు సీజ్ చేసారు. క్యాంపస్ లో అనుమతి లేకుండా పాఠశాల నిర్వహణకు 245 మంది విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకున్నందున క్యాంపస్ ను ఎంఈవో నాగేశ్వర నాయక్ పరిశీలించారు. తరువాత డీఈవో ఆదేశాల మేరకు స్కూల్ ను సీజ్ చేసారు. ఎంఇఓ నాగేశ్వర్ నాయక్ మాట్లాడుతూ శ్రీ చైతన్య కాలేజీ లో అనధికారికంగా పాఠశాలను నడుపుతునందుకు సీజ్ చెయ్యడం జరిగింది అన్నారు. ఈ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్స్ నిర్వహిస్తునారన్న సమాచారంతో డీఈఓ ఆదేశాల మేరకు పాఠశాలను సీజ్ చెయ్యడం జరిగింది అన్నారు.



## జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

**జయభేరి, గజ్వేల్, జూన్ 13 :**

నూతనంగా నియమితులైన ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శుక్రవారం సాయంత్రం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి కండువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ పటిష్టతకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సూచించారు. అలాగే గతంలోని వివిధ సంఘటనలు, పరిచయాలను ఆయన గుర్తు చేస్తూ పార్టీ అభ్యున్నతికి సంబంధించి తన సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని త్వరలోనే కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయాలని సూచించినట్లు డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు.

## గవర్నమెంట్ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా వినోద్ బాబు



**జయభేరి, పరవాడ :**

పరవాడ గవర్నమెంట్ కళాశాలకు మద్దిలి వినోద్ బాబు బదిలీపై విచ్చేసి నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టారు.ఆయన విజయనగరం చీపురుపల్లిలో గవర్నమెంట్ కళాశాలలో ప్రిన్సిపల్ గా పనిచేసి బదిలీపై గవర్నమెంట్ జూనియర్ కళాశాల పరవాడకు విచ్చేసారన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికై ఎల్లప్పుడూ తోడ్పడుతామని పేర్కొన్నారు.కళాశాల సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగత సుమాంజలి తెలిపారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 13 :**

తుర్కపల్లి మండలం మాదాపూర్ సెక్టార్ ములకలపల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నజీమోనిస ఆధ్వర్యంలో ప్రీస్కూల్ తల్లులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడి స్కూళ్లకు వచ్చే పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్య వర్క్స్ బుక్స్ రాయించడం జరుగుతుందని, తల్లులకు అవగాహన కల్పించారు. ప్రతి బుధవారం పిల్లలకు ఎగ్ బిర్యానీ పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వి।సులోచన, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆయా కె మాధవి, గర్భిణీలు, బలంతలు, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 13 :**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన చెన్నూరి మైసమ్మ మరణించడంతో ఆమె కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని తాజా మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకటేష్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 13 :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ జి. దేశ్యా నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం వేల్పుపల్లి, ధర్మారం గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి.

**జయభేరి, పరవాడ:**




పరవాడ ఫార్మసిటీలో ఎస్ ఎస్ ఫార్మా లో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఫార్మాసిటీలో నిరసన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఫార్మాసిటీలో వరస ప్రమాదాలకు నిలయంగా మారుతుందని భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని గని శెట్టి అన్నారు. కనీసం ఆక్సిజన్ కూడా అందుబాటులో యాజమాన్యాలు ఉంచడం లేదని ఎస్ ఎస్ ఫార్మాలో జరిగిన ప్రమాదం వెంటనే వైద్య సహాయం అంది ఉంటే కార్మికులు బతికి ఉండేవారని గనిశెట్టి అన్నారు. యాజమాన్యం కనీసం ఇండికేటర్ కూడా సాల్వెంట్ దగ్గర ఏర్పాటు చేయలేదని అన్నారు. జరిగిన ప్రమాదం పై సమగ్ర విచారణ తో పాటు యాజమాన్యం మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గని శెట్టిడిమాండ్ చేశారు. ప్రమాదాలకు గల కారణాలను యాజమాన్యాలు గోప్యంగా ఉంచుతున్నాయని మండిపడ్డారు. అన్ని ఫార్మా పరిశ్రమలను హెల్త్ కేర్ సెంటర్ లో ఆక్సిజన్ ఉండేలా చర్యలు చేపట్టాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. అన్ని ఫార్మా పరిశ్రమలో భద్రత ఆడిట్ నిర్వహించాలని కోరారు. అధికారి యంత్రాంగం వైఫల్యం వలన ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని విలువైన మానవ ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని అన్నారు. ఈ నిరసన ర్యాలీలో సిఐటియు నాయకులు గుమ్మాల. సింహాచలం, ప్రసాద్, లోవరాజు, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పంచకర్ల పుట్టినరోజు వేడుకలు

- పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలను నిర్వహించిన కూటమి నాయకులు

**జయభేరి, పరవాడ:**



పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనుకాసులు ఆధ్వర్యంలో స్థానిక మరిడిమాంబ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. విమాన ప్రమాదంలో భారీ సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంతో ఎమ్మెల్యే పంచకర్ల పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉన్నారు. అయినప్పటికీ కూటమి నాయకులు కార్యకర్తలు సంబరాలకు దూరంగా ఉన్నా సరే సేవా కార్యక్రమాలకు ముందుండి నడిపించారు.

కొన్ని రోజుల క్రిందట అకారణంగా హత్యకు గురైన ముత్యాలమ్మ పాలెం జనసేన కార్యకర్త కుటుంనానికి రూ 6లక్షల 75 వేల రూపాయలు వారి ఇద్దరు ఆడపిల్లల సంరక్షణ కై ధన సహాయం చేసారు. ఈ ఆరు లక్షల లో రెండు లక్షల రూపాయలను ఎమ్మెల్యే పంచకర్ల ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పరవాడ బాయ్స్ స్కూల్కు పిల్లల అవసరాలు నిమిత్తం ఐదు ఫ్యాన్లు, బాలికల హాస్టల్ అవసరాల కొరకు ఐదు ఫ్యాన్లు వార్డెన్లకు అందజేశారు. అనంతరం విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలియజేస్తూ కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల సోదరుడు పంచకర్ల ప్రసాద్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జనసేన బిజెపి టిడిపి నాయకులు పైల జగన్నాధరావు, మాస వరపు అప్పలనాయుడు, కన్నూరు వెంకటరమణ, బుగిడి రామ గోవిందరావు,చింతకాయల సుజాత ముత్యాలు, వర్రీ పరదేశి నాయుడు, మేడిశెట్టి బాలాజీ నాయుడు, పిల్ల శివకృష్ణ ,వెన్నెల నరసింహారావు, మోటూరు సన్యాసినాయుడు, పంచకర్ల మణికంఠ, బలిరెడ్డి అప్పారావు, కరణం నర్సింగరావు, మడక రమణ, అట్టా సన్యాసి అప్పారావు, బొడ్డుపల్లి అప్పారావు, సారి పిన్ని జోగినాయుడు, సుందరపు శ్రీనివాస్, వివిధ గ్రామాలకు చెందిన కూటమి కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ల్యాప్ టాప్ బహుకరణ

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 13 :**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన పేద విద్యార్థి పోగుల మైధిలికి బాలాజీ బ్లూ అగ్రి గ్రేడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోలా ఆంజనేయులు 65 వేల రూపాయల విలువగల ల్యాప్ టాప్ ను బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్ కింద నిరుపేద విద్యార్థికి లాప్టాప్ ను అందజేసినట్లు తెలిపారు। పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు మైధిలిని ఆదర్శంగా తీసుకొని చదువుకోవాలని ,పేద విద్యార్థులకు అందుబాటులో ఉండి సహకరిస్తానని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు, ఏడు తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తాత్కాలికంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా గదులను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బలమని మాట్లాడుతూ పాఠశాలలో తాత్కాలిక తరగతి గదులు నిర్మిస్తామని అనడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌమ్య, శ్రీనివాస్ రెడ్డి, ఎండి. హసీనా నహీం, వేణుగోపాల్, వీర జంగారెడ్డి, విజయ, పోరెడ్డి కవిత, హమీర్, సి ఆర్ పి శారద, గ్రామస్తులు పోగుల నర్సింలు, మెరుగు సతీష్, పలుగుల శ్రీనివాస్, సింగం వెంకటేశం, శివరాత్రి జహంగీర్, దుడుక శ్రీశైలం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన విద్యార్థులకు స్వాగతం

- ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ కార్యదర్శి శివ శంకర్

**జయభేరి, షాద్ నగర్, జూన్ 13 :**





నూతనంగా విద్యాసంవత్సరంలో అడుగు పెడుతున్న విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు...ఏదైతే ఎస్ఎఫ్ఐ యొక్క నినాదం "చదువు పోరాడు" విద్యార్థులకు చదువుకుంటూ వారికీ ఏ సమస్యలు వచ్చిన పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.. ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ కార్యదర్శి శివ శంకర్ మాట్లాడుతూ.. పోరాటంలో విద్యార్థులకు ఎప్పుడు ఎస్ఎఫ్ఐ అడంగ ఉంటుంది అని వారు అన్నారు. ఎస్ ఎఫ్ ఐ అనేది కేవలం ఒక విద్యార్థి సంస్థ మాత్రమే కాదు! ఇది ఒక ఉద్యమం, ఒక భావజాలం, సామాజిక మార్పు కోసం నడిచే ఒక వేదిక. ఈ సంస్థ విద్యను అందరికీ అందుబాటులో ఉండే హక్కుగా భావిస్తుంది ఫీజుల పెంపు, విద్యా సంస్థల వాణిజ్యీకరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిలబడుతుంది.

అలాగే, కులం, మతం, లింగం ఆధారంగా వివక్షను ఎదిరిస్తూ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తుంది.మీరు ఎస్ ఎఫ్ ఐ లో భాగమైనప్పుడు, మీరు కేవలం ఒక సభ్యుడు కాదు! మీరు సమాజంలో మార్పు తీసుకురాగల శక్తిగా మారతారు. ఎస్ఎఫ్ఐ మీ గొంతుకు బలాన్ని ఇస్తుంది మీ హక్కుల కోసం పోరాడేందుకు ఒక వేదికను అందిస్తుంది అని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఐ డివిజన్ కమిటీ సభ్యులు అశోక్, వినయ్, మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండవరోజు కొనసాగుతున్న ఆర్టీయే తనిఖీలు



**జయభేరి, రంగారెడ్డి :**

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా స్కూల్ బస్సుల పై రెండోరోజు ఆర్టీఏ దాడులు కొనసాగాయి.లంగర్ హౌస్ టిప్పుఖాన్ బ్రిడ్జి వద్ద విద్యార్థులను తరలించే ప్రైవేట్ స్కూల్ బస్సుల పై ఫోకస్ చేసారు. నిబంధలను పాతర వేస్తున్న స్కూల్ బస్సు లను సిజ్ చేసారు. ఫిట్నెస్ లేని 12 బస్సులు సిజ్ చేసారు. ఫిట్నెస్ లేనిబస్సు లో విద్యార్థులను తరలిస్తున్న యజమాన్యాల పై సీరియస్ అయ్యారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిబంధనలు పాటించని స్కూల్ కు నోటీసులు జారీ చేసారు.



## విజయ డైరీ డీడీగా మోహన్ మురళి బాధ్యతలు స్వీకరణ

**జయభేరి, షాద్ నగర్, జూన్ 13 :**

విజయ డైరీ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గా మోహన్ మురళి గురువారం షాద్ నగర్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ మహేష్ కొంగర, స్థానిక యువజన నాయకులు కార్తీక్, బాలు, ప్రవీణ్, మహేష్, నరేష్, ప్రశాంత్, శేఖర్ తదితరులు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ మురళి మాట్లాడుతూ.. "విజయ డైరీని మరింత అభివృద్ధిపరిచి స్థానిక రైతులు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటానని" అన్నారు.

## ఘనంగా జాతీయ కుట్టుమిషన్ డే



**జయభేరి, దేవరకొండ :**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ కుట్టుమిషన్ డే దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టైలర్ వృత్తిలో ఉన్నటువంటి కొంతమంది ప్రముఖులను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారిని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా సమాజిక వేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బట్టలను మనుషులకు అవసరమయ్యే విధంగా మలిచి ఒక నైపుణ్యంతో తయారు చేసేటువంటి శక్తి కేవలం టైలర్లకు మాత్రమే ఉంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో NVT, అప్పం వీరయ్య,చేరిపల్లి జయలక్ష్మి, పొన్నం వెంకటేష్, మేరే సంఘం అధ్యక్షుడు గణేష్, సురేష్, పానుగంటి సురేష్, గండూరి లక్ష్మణ్, మాకం చంద్రమౌళి (CM) జాతీయ అవార్డు గ్రహీత లౌడ్య భాష నాయక్, గోపి నాయక్,కొప్పు కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పంపిణీ

- మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నేనావత్ శ్రీను నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం మర్రి చెట్టు తండా గ్రామపంచాయతీలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫారం పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నేనావత్ శ్రీను నాయక్. వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ పిల్లలను కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం అన్ని రకాలుగా పుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తుంది కావున తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే పంపించి గ్రామంలో ఉన్న పాఠశాల ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు అశోక్, బలరాం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డొక్రా కేవలం ఒక కళ కాదు.. అది మన సంస్కృతిక వారసత్వం

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- మహిళా ప్రయోజనాలను ప్రోత్సహిస్తూ, భారతీయ హస్తకళల పునరుజ్జీవనానికి బాట

**జయభేరి, హైదరాబాద్, జూన్ 13:**



ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (FLO), హైదరాబాద్ చాప్టర్, తన ప్రఖ్యాత ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ప్రదర్శన అయిన స్టైల్‌తత్వ 2025 5వ ఎడిషన్‌ను హిటెక్స్ హాల్ 2లో శుక్రవారం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ రెండు రోజుల ప్రదర్శన మహిళల వ్యాపార చిత్తశుద్ధిని, సుస్థిర కళల ప్రాధాన్యతను దృవీకరిస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న 250కి పైగా ప్రదర్శకులను ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఉంది. ఫ్యాషన్, హోం డెకర్, వెల్‌నెస్, కన్షస్ లివింగ్ విభాగాల్లో ఉత్పత్తులు ప్రదర్శించబడ్డాయి. ప్రారంభోత్సవంలో మాట్లాడిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, నిన్న జరిగిన విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసం ఒక నిమిషం మౌనం పాటించాలని కోరారు. "స్టైల్‌తత్వ ఒక ఎగ్జిబిషన్ మాత్రమే కాదు, ఇది మహిళా సాధికారతకు ప్రతీక. డొక్రా కేవలం కళ కాదు, అది మన సంప్రదాయం. FLO ఒక కుటుంబం లాంటిదిగా అనిపిస్తోంది. నా పదవి పూర్తయ్యాక, FLO సభ్యురాలిగా చేరాలని కోరుకుంటున్నాను," అని ఆమె అన్నారు. గెస్ట్ ఆఫ్ ఆనర్, పూనమ్ శర్మ, FLO జాతీయ అధ్యక్షురాలు మాట్లాడుతూ.. "మహిళలు జనాభాలో సగం. వారు పాలన, ప్రజా జీవితంలోనూ నాయకత్వం వహించేందుకు ప్రోత్సహించాలి. పాలసీ మేకింగ్‌లో వారి భాగస్వామ్యం తప్పనిసరి," అని ఆమె పేర్కొన్నారు.

ప్రముఖ ఫ్యాషన్ ఇన్‌ఫ్లుఎన్సర్ మరియు స్టైలిస్ట్ డాలీ జైన్, తన అనుభవాన్ని పంచుకుంటూ.. "గత 17 ఏళ్లుగా నేను వివాహాల్లో గౌన్ల స్థానంలో చీరలను ప్రోత్సహించాను. నేను చీరను 325 విధాలుగా కడగలుగుతాను. ప్రపంచంలోనే అత్యంత వేగంగా, కేవలం 18.5 సెకన్లలో చీర కట్టే రికార్డు నా పేరిట ఉంది," అన్నారు. ఫ్లో హైదరాబాద్ చైర్‌పర్సన్ ప్రతిభా కుందా మాట్లాడుతూ.. "ఈ ఏడాది స్టైల్‌తత్వ కార్యక్రమం MSME మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం మద్దతుతో నిర్వహించబడుతోంది. మేము ఆదిలాబాద్‌కు చెందిన 4000 ఏళ్ల చరిత్ర గల ఆదివాసీ కళ అయిన డొక్రా పునరుజ్జీవనంపై ప్రత్యేక ప్యావిలియన్ ఏర్పాటు చేశాం," అని తెలిపారు.

**స్టైల్‌తత్వ 2025 ముఖ్యాంశాలు :** దేశవ్యాప్తంగా మహిళల ఆధ్వర్యంలోని 250కి పైగా బ్రాండ్లు. డొక్రా కళ పునరుజ్జీవనాన్ని ప్రదర్శించే ప్రత్యేక ఇంటిటియేటివ్ ప్యావిలియన్. MSME డెస్క్ - ఉద్యమ్ రిజిస్ట్రేషన్, పథకాలపై అవగాహన డొక్రా డాక్యుమెంటరీ ప్రీమియర్ - కళాకారుల ప్రయాణాన్ని తెలిపే చిత్రణ.

**ప్రదర్శన తేదీలు:** జూన్ 13-14. సమయం: ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 వరకు, స్థలం: హాల్ 2, హిటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హైదరాబాద్.

**ప్రవేశం:** అధికారిక వాట్సాప్ ఆహ్వానం చూపించిన వారికి ఉచితం. మిగిలిన వారికి రూ.100.

ప్రసిద్ధ బ్రాండ్లు: వరుణ్ చక్కిలం, సమీర్ పటేల్, అమ్రపాలి జువెల్స్, నిధి చెత్తినాడ్, సెప్టెంబర్ షూస్, కత్యాని సిల్వర్ మరియు మరెన్నో ముంబయి, ఢిల్లీ, కోల్‌కతా, పట్నా, జైపూర్, బెనారస్ వంటి నగరాల నుంచి పాల్గొంటున్నాయి.

డొక్రా పునరుజ్జీవనం - ప్రభావవంతమైన లక్ష్యం FLO హైదరాబాద్ - భారత ప్రాచీనమైన లోహ కళలలో ఒకటైన డొక్రా కళను కొత్త రూపంలో ప్రజలముందుకు తీసుకువస్తోంది. ఇది 'లాస్ట్ వాక్స్' పద్ధతిలో తయారు చేసే ఆదివాసీ కళ.

**ఈ కళపై FLO దృష్టి పెట్టిన మూడు ముఖ్యమైన అంశాలు..**

**అవగాహన:** FLO కార్యక్రమాల్లో కళ ప్రదర్శన డిజైన్ ఇనోవేషన్: సంప్రదాయ కళను ఆధునిక రూపంలో మార్చడం. మార్కెట్ లింకేజ్... StyleTatva వంటి వేదికల ద్వారా మార్కెట్‌కి అనుసంధానం. ఈ స్టైల్ తత్వ ప్రదర్శన ద్వారా వచ్చిన ఆదాయం FLO హైదరాబాద్ సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించబడుతుంది - ఇందులో భువనగిరి స్కిల్ సెంటర్, డిజిటల్ స్కిల్లింగ్, డొక్రా కళకు మద్దతు వంటి పలు ప్రాజెక్టులు ఉన్నాయి.









# ప్రైవేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులు ముద్దు

- స్పీచ్ తో అదర గొట్టిన విద్యార్థి

**జయభేరి, హైదరాబాద్ :**

బొల్లారం, త్రిశూల్ పార్క్, గవర్నమెంట్ హై స్కూల్ లో విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమావేశం ను ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కూల్ హెడ్మాస్టర్ విక్రమాదిత్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మరియు సి. సి. ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి, సి.సి. ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏవి రావు, సామాజికవేత్త కొత్త కృష్ణవేణి, రిటైర్డ్ హిందీ పండిట్ కళావతి ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓ విద్యార్థి లేచి ప్రసంగిస్తూ.... ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలుపుతూ, మా పాఠశాలలో అన్ని ఉచితలే, ప్రత్యేకంగా విద్య అనేది ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ.. అంతేకాకుండా సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, డిజిటల్ తరగతి గదులు, ఇంకా ఎన్నో ప్రత్యేకతలతో, బిఈడి క్వాలిఫై కలిగిన మరియు ప్రభుత్వం నియమించిన టీచర్ల చేత బోధన జరుగుతుంది. ప్రైవేట్ పాఠశాలలో ఉన్న టీచర్ల కంటే నాణ్యమైన విద్యను బోధించే టీచర్లు మా పాఠశాలలో మాకు బోధిస్తున్నారు. కాబట్టి ఇక్కడికి విచ్చేసిన అందరి తల్లిదండ్రులకు ఇచ్చే సలహా ఏమనగా మీరు టైం వేస్ట్ చేసుకోకుండా మా పాఠశాలలో మీ పిల్లలను చేర్పించి ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. మరియు విద్యార్థులు కూడా ఈ మంచి అవకాశాన్ని దుర్వినియోగం చేసుకోకుండా టీచర్లు బోధించే విద్యను మరియు మా పాఠశాల సౌకర్యాలను వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాను. కావున మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థుల సంఖ్యా బలాన్ని పెంచాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మా స్కూల్ హెడ్మాస్టర్ సార్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ ముగిస్తున్నాను అని, చాలా అద్భుతంగా ప్రభుత్వ పాఠశాల యొక్క పురోగతిని ప్రభుత్వం కల్పించే మంచి సౌకర్యాలను మంచి విద్యను నాణ్యమైన టీచర్లను గౌరవిస్తూ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకుని, ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యాబలాన్ని పెంచాలని, ఆ విద్యార్థి మాట్లాడిన మాట తీరును అక్కడికి వచ్చిన వారందరినీ అబ్బురపరిచేలా చేసింది. ఆ విద్యార్థి పేరే కె.వి సత్యనారాయణ, తొమ్మిదవ తరగతి. తదనంతరం ప్రభుత్వం నిర్వహించే ఎన్ ఎంఎంఎస్ పరీక్షలలో ఉత్తీర్ణులైన ప్రభుత్వం కల్పించే స్కాలర్షిప్ కు ఎంపికైన 9వ తరగతి శారద, 10వ తరగతి ఆమన్ వీరిని స్కూల్ హెడ్మాస్టర్ మరియు టీచర్లు అభినందించారు. రెడ్ క్రాస్, హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పిల్లలకు నోట్ బుక్ లు, స్టేషనరీ మామిడి భీమ్ రెడ్డి, ఏవి రావు, కళావతి, హెడ్మాస్టర్ ప్రభాకర్, రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. భీమ్ రెడ్డి గారు మాట్లాడుతూ మొదట ప్రభుత్వ అధికారులు, రాజకీయ ప్రతినిధులు అందరు కూడా తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అప్పుడే అందరూ కూడా ప్రభుత్వ బడులలో చదువుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు పాఠశాల టీచర్లు అందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# 3 సార్లు ప్రయత్నం చేశారు.. చివరి సారి చంపేశారు...

**జయభేరి, షిల్లాంగ్, జూన్ 13:**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హనీమూన్ హత్య కేసులో రోజుకో షాకింగ్ విషయం వెలుగుచూస్తోంది. తాజాగా, నిందితురాలు సోనమ్, ఆమె నియమించుకున్న హంతకులు భర్త రాజా రఘువంశీని అంతమొందించేందుకు మూడుసార్లు విఫలయత్నం చేశారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ దారుణమైన వివరాలను ఎస్పీ వివేక్ సియామ్ స్వయంగా మీడియాకు వెల్లడించారు. నాలుగో ప్రయత్నంలో హంతకులు తమ ప్లాన్‌ను విజయవంతంగా అమలుచేసి రాజా రఘువంశీని దారుణంగా హత్య చేశారని ఆయన తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హంతకులు రాజా రఘువంశీని హత్య చేయడానికి అనేక ప్రణాళికలు రచించారు. తొలిసారిగా గువాహటిలో హత్య చేసి, మృతదేహాన్ని ఎక్కడైనా పడేయాలని పథకం వేశారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ ప్లాన్ వాయిదా పడింది. ఆ తర్వాత మేఘాలయలోని సోహ్రా ప్రాంతంలో రెండుసార్లు హత్యకు ప్రయత్నించినా అవి కూడా విఫలమయ్యాయి. మొదట నంగ్రిట్ వద్ద హత్య చేసి, మృతదేహాన్ని పారవేసేందుకు అనువైన ప్రదేశం దొరకకపోవడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అనంతరం మవ్లాఖియట్, వెయిసావ్‌డోంగ్ వద్ద కూడా ప్రయత్నించారు. రఘువంశీ వాష్‌రూమ్‌కు వెళ్లినప్పుడు హత్య చేయాలనుకున్నా అది కూడా సాధ్యపడలేదు. చివరకు, వెయిసావ్‌డోంగ్ జలపాతం వద్ద రఘువంశీపై దాడి చేసి కిరాతకంగా హత్య చేశారని ఎస్పీ వివరించారు. సోనమ్, రఘువంశీల వివాహం మే 11న జరిగింది. వివాహం అనంతరం ఈ జంట గువాహటిలోని కామాఖ్య అమ్మవారి ఆలయంలో పూజలు చేసేందుకు వెళ్లారు. అయితే, హంతకులు మే 19వ తేదీనే గువాహటి చేరుకుని సిద్ధంగా ఉన్నారు. అక్కడినుంచి సోనమ్ షిల్లాంగ్, సోహ్రా వెళ్లాలని నిర్ణయించుకోవడంతో, హంతకులు గువహటిలో తమ ప్రణాళికను రద్దు చేసుకుని, ఆమెను అనుసరించినట్లు ఎస్పీ తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో రాజా రఘువంశీ కుటుంబం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం నిర్వహిస్తోంది. మే 20న నవ దంపతులు హనీమూన్ కోసం మేఘాలయకు వెళ్లారు. ఆ తర్వాత వారు కనిపించకుండా పోయారు. రఘువంశీ అదృశ్యమైన 11 రోజుల తర్వాత, సోహ్రాలోని జలపాతం సమీపంలో ఒక లోతైన లోయలో ఆయన మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. ఆయన శరీరంపై కత్తిపోట్లు ఉండటంతో పోలీసులు దీనిని హత్యగా నిర్ధారించారు.

# ఆర్యవైశ్య సంఘం చింతపల్లి మండల అధ్యక్షునిగా వందనపు ఆంజనేయులు


**జయభేరి, చింతపల్లి :**




ఆర్యవైశ్య చింతపల్లి మండలం నూతన అధ్యక్షుడుగా వందనం ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగినది. రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్య ఐక్యతకు కృషి చేస్తా అని వందనపు ఆంజనేయులు చింతపల్లి మండలం ఆర్యవైశ్య మహాసభ సమావేశాలు మాల్ ఊరే యాదయ్య గార్డెన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన వందనపు. ఆంజనేయులు ఆర్యవైశ్య మహాసభ చింతపల్లి మండల అధ్యక్షులుగా అందరు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గోడకొండ్ల, వీటి నగర్ కు చెందిన ఊరే సురేష్ మండల ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా కొరివి . యాదగిరి, ఉపాధ్యక్షుడిగా కొక్కొండ. అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు తేలుకుంట్ల. చంద్రశేఖర్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీశెట్టి. శ్రీనివాస్, నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ చైర్మన్. ముచ్చర్ల యాదగిరి, చింతపల్లి సాయిబాబా గుడి చైర్మన్ మంచి కంటి ధనుంజయ, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్, మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, చింతపల్లి మండల బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల .నగేష్, చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు దాచేపల్లి. మధు, ప్రసాద్, ఉప్పల .మోహన్,వి. కే.శ్రీను, కొరివి .రాధాకృష్ణ, యాదయ్య, మాల్ పట్టణానికి చెందిన పోలిశెట్టి సత్యనారాయణ, శ్రీను, వాస శ్రీనివాస్, బండారు. సీతారాములు, మానాల. శ్రీను, ఉప్పల రమేష్, మంచికంటి. శంకర్,కే. వేణు మాల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు, చింతపల్లి మండలంలోని ఉన్న అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిపోలో ప్రగతి చక్ర అవార్డుల ప్రదానం, విద్యార్థులకు సన్మానం

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ డిపోలో శుక్రవారం ఘనంగా ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. డిపోలో ఉత్తమ సేవలందించిన పలువురు ఉద్యోగులను డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు అవార్డుల ప్రధానోత్సవం చేసినారు. ఈ సందర్భంగా సత్కరించారు. ఉత్తమ కండక్టర్లు, ఉత్తమ డ్రైవర్లు, ఉత్తమ టిమ్ డ్రైవర్లు, ఉత్తమ మెకానిక్స్, ఉత్తమ శ్రమిక్ లకు ప్రగతి చక్ర అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ తోటి ఉద్యోగులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఘన సన్మానం చేసినారు అదేవిధంగా, డిపోలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లల విద్యా విజయాలను కూడా ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్టీసీ డ్రైవర్ ఎం. శంకర్ నాయక్ కుమార్తె ఎం. నందు జేఈఈ మెయిన్స్‌లో 1956వ ర్యాంకు సాధించినందుకు, అలాగే బురానుద్దీన్ కుమారుడైన మహమ్మద్ ఫర్హాన్ 10వ తరగతిలో మండలంలోనే మొదటి ర్యాంకు సాధించినందుకు డిపో యాజమాన్యం ఘనంగా సత్కరించింది. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం. నందు, మహమ్మద్ ఫర్హాన్‌లను ప్రత్యేకంగా అభినందించి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులందరూ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# మహిళ సంక్షేమమే శుక్రవారం సభ ధ్యేయం

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**జయభేరి, కరీంనగర్:**

మహిళల సంక్షేమమే శుక్రవారం సభ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని దుర్గమ్మగడ్డ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్‌తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. 3 నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు.


అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రత్యేక క్యాంపుల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. మహిళలందరూ ఈ పరీక్షలు చేయించుకుని, ఇక్కడ అందించే ఉచిత మందులు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు ప్రతి నెలా నమోదు చేసి శుక్రవారం సభలో ప్రజలకు వినిపిస్తున్నామని అన్నారు. తద్వారా వారి ఆరోగ్య స్థితిగతులను వివరిస్తున్నామని తెలిపారు. ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని, అనవసరంగా డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. తానూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే జన్మించానని తెలిపారు. శుక్రవారం సభలో అవగాహన ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని వెల్లడించారు. అనంతరం దుర్గమ్మ గడ్డ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు కోడిగుడ్డు బిర్యానీతో మధ్యాహ్నం భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, వైద్యాధికారులు సనా, సూపర్వైజర్ రేణుక, ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# సునామీలా ముంచేస్తున్న సినిమాలు.. నిండా మునిగిపోతున్న నిర్మాతలు

సంపేత్తే సంపేయండ్రా.. ఇలా టెన్షన్ పెట్టొద్దు అనే డైలాగ్ గుర్తుందా..? బుజ్జిగాడు సినిమాలో ప్రభాస్ బాగా ఎంటర్‌టైనింగ్‌గా చెప్తారు ఈ డైలాగ్. ఇప్పుడిదే మాటను కాస్త మార్చి అంటున్నారు మన నిర్మాతలు.. కాదు కాదు అలా అనేలా చేస్తున్నాయి కొన్ని సినిమాలు. ముంచేస్తే మొత్తం ముంచేయడమే.. తేల్చడాలేం లేవు. ఈ మధ్య ఆడియన్స్ మరీ కఠినంగా మారిపోతున్నారు. ఒకప్పుడు స్టార్ హీరో సినిమాలో ఉంటే.. ఎలా ఉన్నా కనీసం మూడు రోజులైనా థియేటర్స్‌కు వచ్చే వాళ్లు. దాంతో ఫ్లాప్ అయినా కూడా నష్టాలు కాస్త తక్కువగానే వచ్చేవి. కానీ ఇప్పుడలా కాదు.. సినిమా బాగోలేకపోతే మ్యాట్నీ షో నుంచే వాకౌట్ చేస్తున్నారు ప్రేక్షకులు. అందుకే లాసెస్ కూడా భరించలేనంతగా వస్తున్నాయి. గత రెండు మూడేళ్లుగా కొన్ని సినిమాలు తీసుకొచ్చిన నష్టాలు వింటుంటే.. ఆ నిర్మాతలు, బయ్యర్లను చూసి పాపం అనడం తప్ప ఇంకేం చేయలేం. తాజాగా థగ్ లైఫ్‌నే తీసుకోండి.. మణిరత్నం, కమల్ హాసన్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ సినిమా రెండో రోజే థియేటర్స్‌లో కనబడలేదు.. జనాలు లేక షోస్ క్యాన్సిల్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.. బయ్యర్లు నిండా మునిగిపోయారు. ఎందుకో తెలియదు గానీ తమిళంలోనే ఇలాంటి కళాఖండాలు ఎక్కువగా వస్తున్నాయి. గతేడాది శంకర్, కమల్ కలయికలో వచ్చిన భారతీయుడు 2 గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదేమో..? ఈ ఒక్క సినిమాతో శంకర్ కెరీర్ కూడా మునిగిపోయింది. అలాగే సూర్య కంగువా, రజినీకాంత్ లాల్ సలామ్ సినిమాలు కూడా అంతే.. వీటి నష్టాలు కూడా వందల కోట్లల్లో ఉన్నాయి. తెలుగులోనూ నిండా ముంచేసిన సినిమాలు ఈ మధ్య బాగానే వచ్చాయి. రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ 100 కోట్లకు పైగా నష్టాలు తీసుకొచ్చింది.. అలాగే ఆచార్య, భోళా శంకర్ నష్టాలు మామూలుగా లేవు. ప్రభాస్ రాధే శ్యామ్‌కు 100 కోట్లకు పైగా నష్టాలొచ్చాయి. ఈ షాకుల నుంచి కోలుకోడానికి నిర్మాతలకు చాలా టైమ్ పట్టింది.. కొందరైతే ఇంకా బయటికి రాలేదు. అలా మొత్తానికి ముంచేస్తున్నాయి కొన్ని సినిమాలు.

# నా స్పీడ్ చూసి నివ్వెరపోయారు



వయసు 8 పదులు దాటినా.. ఇంకా వర్క్ స్టైల్ విషయంలో కుర్రాళ్లతో పోటీ పడుతుంటారు బిగ్‌బీ అమితాబ్. రీసెంట్‌గా సోషల్ మీడియాలో ఆయన పెట్టిన ఓ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఐదు సినిమాలు, రెండు ఫొటోషూట్‌ల వర్క్‌ని కేవలం రెండు గంటల్లో పూర్తి చేశానని అమితాబ్ ఈ పోస్ట్‌లో పేర్కొన్నారు. దాంతో ఇప్పుడు ఆ పోస్ట్ బీటౌన్‌లో చర్చనీయాంశమైంది. 'పనిచేయడంలో ఆనందం ఉంటుంది. రీసెంట్‌గా రెండు గంటల్లో అయిదు సినిమాలు, రెండు ఫొటోషూట్‌ల వర్క్‌ని కంప్లీట్ చేశా. అవన్నీ వాణిజ్య ప్రకటనల కోసమే అయినా.. ఇంత స్పీడ్‌గా వర్క్ చేయడం మాత్రం ఆనందంగా, గర్వంగా ఉంది.' అని పేర్కొన్నారు బిగ్‌బీ. ఇంకా చెబుతూ 'నా వర్క్ స్పీడ్‌ని చూసి డైరెక్టర్‌తోపాటు డైరెక్షన్ డిపార్ట్‌మెంట్ అంతా నివ్వెరపోయారు. 'మీరు పనిచేసే విధానాన్ని పాడు చేస్తున్నారు..' అంటూ ఆ దర్శకుడు నవ్వుతూ చమత్కరించాడు. సినిమా పరిశ్రమపై వేలాదిమంది ఆధారపడి బతుకుతుంటారు. వారికోసమే నేను ఎక్కువ గంటలు పనిచేస్తుంటా. నాలాంటి వాళ్లు ఎంత పనిచేస్తే.. వారికి అంత పని దొరుకుతుంది.' అంటూ చెప్పుకొచ్చారు అమితాబ్. ఈ పోస్ట్ చూసిన వారంతా, నేటితరం హీరోలు అమితాబ్‌ని చూసి నేర్చుకోవాల్సింది ఎంతైనా ఉందంటూ సోషల్ మీడియాలో బిగ్‌బీకి హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కలర్ ఫొటో సినిమాను మిస్ చేసుకున్న..


1990లలో మచిలిపట్నం నేపథ్యంలో ఓ సాధారణ యువకుడి జీవిత కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు ఇప్పటికీ ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే ఈసినిమాను ఓ హీరోయిన్ చేతులారా మిస్ చేసుకుందట.. ఈ హిట్ మూవీని మిస్ అయినందుకు ఆ హీరోయిన్ ఇప్పటికీ బాధపడుతున్నానని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే అచ్చ తెలుగమ్మాయి ప్రియా వడ్లమాని. ఈ పేరు చెబితే గుర్తుపట్టడం కష్టమే. కానీ హుషారు మూవీ హీరోయిన్ అంటే ఠక్కున గుర్తుపట్టేస్తారు. 2018లో వచ్చిన ప్రేమకు రెయిన్ చెక్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత శుభలేఖలు, హుషారు సినిమాల్లో నటించింది. అయితే హుషారు సినిమాతో ఈ బ్యూటీకి గుర్తింపు వచ్చింది. ఈ మూవీతోనే ఈ అమ్మడి క్రేజ్ మారింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే తనకు కెరీర్ తొలినాళ్లల్లోనే కలర్ ఫొటో సినిమా ఛాన్స్ వచ్చిందని.. కానీ అప్పట్లో సరిగ్గా గైడ్ చేసేవారు లేకపోవడంతో ఆ సినిమా చేయాలేకపోయినట్లు తెలిపింది. పల్లెటూరి అమ్మాయి పాత్రకు నేను సెట్ కాను అని తన ఫ్యామిలీ భావించిందని అందుకే ఆ మూవీని మిస్ అయినట్లు తెలిపింది.



# ఈ సుకుమారి.. గార్జియస్ అనుక్రీతి

2023లో తెలుగు తెరకు పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ అనుక్రీతి వాస్. తన వయ్యారాలతో తెలుగు ప్రేక్షకులకు చెమటలు పట్టించింది. తాజాగా ఈ కోమలి సోషల్ మీడియా వేదికగా కొన్ని పిక్స్ షేర్ చేసింది. ఈ ఫోటోలను చుసిన కుర్రకారు క్రేజీ కామెంట్స్ పెడుతూ షేర్ చేస్తున్నారు. ఇక మీరు కూడా ఈ ట్రెండీ ఫోటోలపై ఓ లుక్కెయ్యండి. 28 సెప్టెంబర్ 1998న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ అనుక్రీతి వాస్. ఈ బ్యూటీ ఏడు సంవత్సరాల వయస్సులో తన తల్లిదండ్రులు విడిపోయారు. కేరళకు చెందిన ఆమె తల్లి సెలీనా వద్ద పెరిగింది. తిరుచిరాపల్లిలోని మాంట్‌ఫోర్ట్ స్కూల్‌లో చదివింది. సీనియర్ సెకండరీ విద్యను R. S. కృష్ణన్ హయ్యర్ సెకండరీ స్కూల్ లో పూర్తి చేసింది. ప్రస్తుతం తమిళనాడు రాజధాని చెన్నైలోని లయోలా కాలేజీలో ఫ్రెంచ్ సాహిత్యంలో BA డిగ్రీని అభ్యసిస్తుంది ఈ భామ. మిస్ వరల్డ్ 2017 మానుషి చిల్లర్ చేతలమీదగా ఫెమినా మిస్ ఇండియా 2018 కిరీటాన్ని కైవసం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. 8 డిసెంబర్ 2018న చైనాలోని సన్యాలో జరిగిన మిస్ వరల్డ్ 2018 పోటీలో అనుక్రీతి భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 2022లో కోలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ DSPతో విజయ్ సేతుపతికి సరసన కథానాయకిగా చలనచిత్ర అరంగేట్రం చేసింది ఈ భామ. 2023లో రవితేజ హీరోగా చేసిన టైగర్ నాగేశ్వరరావులో జయవాణి అనే ఓ వేశ్య పాత్రతో తెలుగులో తొలిసారి నటించింది. గత ఏడాది హిందీ క్రైమ్ థ్రిల్లర్ విస్ఫోట్ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తమిళం వెట్రి అనే సినిమాలో నటిస్తుంది ఈ వయ్యారి భామ. తెలుగులో కూడా ఓ సినిమా ఒప్పుకున్నట్టు సమాచారం.

# ఏంటి.. నిహారిక సైలెంట్‌గా నిశ్చితార్థం చేసుకుందా.. త్వరలోనే రెండో పెళ్లి..!





మెగా డాటర్ ముద్దుల కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. యాంకర్‌గా అదరగొట్టిన నిహారిక ఆ తర్వాత నటిగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది.కొణిదెల నిహారిక 2015 నుంచి తెలుగు చిత్ర పరిశ్రమలో యాక్టివ్ గా ఉంటోంది. ఒక మనసు చిత్రంతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత హ్యాపీ వెడ్డింగ్, సూర్యకాంతం, సైరా నర్సింహ రెడ్డి, డార్లింగ్, వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ ఈ అమ్మడు నటించిన ఏ చిత్రం కూడా బ్లాక్ బాస్టర్ హిట్స్ ను అందుకోలేకపోయింది. మరోవైపు పలు వెబ్ సిరీస్ ల్లోనూ నటించినా పెద్దగా ఫలితం లేకుండా పోయింది. డెడ్ పిక్సెల్స్, బెంచ్ లైఫ్ వంటి సిరీస్ ల్లో నటించిన కూడా సక్సెస్ అందుకోలేకపోయింది

ఇక నిర్మాతగా తన అదృష్టం పరీక్షించుకునేందుకు సిద్ధమైన ఈ ముద్దుగుమ్మ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో నిర్మించిన కమిటీ కుర్రాళ్లు చిత్రంతో బ్లాక్ బాస్టర్ హిట్ ను సొంతం చేసుకుంది. రూ.10 కోట్లతో నిర్మించిన ఈ చిత్రానికి రూ.25 కోట్ల గ్రాస్ కలెక్ట్ అయ్యింది. ఇక తెలుగులో మనోజ్ నటిస్తోన్న "వాట్ ది ఫిష్" అనే సినిమాలో నిహారిక హీరోయిన్‌గా ఎంపికైంది. ఈ సినిమా అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా నిహారికకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. నిహారిక సీక్రెట్‌గా నిశ్చితార్థం చేసుకుందని, త్వరలోనే రెండో పెళ్లి చేసుకోనుందంటూ ప్రచారం ఊపందుకుంది. నిహారిక కొణిదెల తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసిన ఒక ఫొటో ప్రస్తుతం అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ ఫొటో చూస్తుంటే ఏదో శుభకార్యం, పూజ లేదా నిశ్చితార్థం వంటి వేడుకకు సంబంధించినదిగా కనిపిస్తోంది.

ఈ ఫొటోలో నిహారిక పట్టుచీర ధరించి సంప్రదాయబద్ధంగా కనిపించారు. ఆ ఫొటో చూస్తే నిహారిక నిశ్చితార్థం చేసుకున్నదనే చర్చ నడుస్తోంది. పూర్తి ఫొటో పోస్టు చేయకుండా కేవలం చేయి.. పూలు కనిపించేలా షేర్ చేసి నెటిజన్ల మెదడుకు పదును పెట్టింది. అది కచ్చితంగా నిశ్చితార్థం ఫొటో అని కొందరు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలానే నిహారిక నిశ్చితార్థం న్యూస్ కూడా వైరల్‌గా మారింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com